క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీ బలోపేతానికి కృషి చేయండి



వైఎస్సార్‌సీపీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కళావతి

వీరఘట్టం: కొత్తగా పార్టీలోకి వస్తున్న వారంతా గ్రామ స్థాయిలో వైఎస్సార్‌సీపీ బలోపేతానికి కృషి చేయాలని పాలకొండ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి సూచించారు. వీరఘట్టం మండలం జె.గోపాలపురం గ్రామానికి చెందిన గుడివాడ గణేష్, బాడంగి లక్ష్మం తదితర ఐదు కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కళావతి వండవ క్యాంపు కార్యాలయంలో కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు గౌరినాయుడు తదితరులు ఉన్నారు.

చంద్రబాబు హామీలు ప్రజలు నమ్మరు



పాలకొండ : చంద్రబాబునాయుడు 2014లో ఇచ్చిన హామీలకే దిక్కులేదు సరికదా...ఇప్పుడు కొత్త హామీలు ఇస్తారా.. అని ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ ప్రశ్నించారు. శుక్రవారం ఆయన స్వగృహంలో మీడియాతో మాట్లాడారు. ఆనాడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకపోయినా, ప్రజలు మర్చిపోతారని చంద్రబాబునాయుడు బావించి, మరలా ఇప్పుడు గెలుపు కోసం సాధ్యం కాని హామీలు ఇవ్వడం చంద్రబాబుకు కొత్తేమీ కాదని విక్రాంత్ అన్నారు. టీడీపీ, జనసేన పార్టీలు ఈ ఎన్నికల సందర్భంగా ప్రకటించిన మేనిఫెస్టో అంతా దగాకోరు మాయ అని అన్నారు. చంద్రబాబునాయుడు విడుదల చేసిన మేనిఫెస్టోలో సాధ్యం కాని హామీల్లో ప్రధాని మోదీ పేరు పెట్టేందుకు బీజేపీ అంగీకరించలేదంటే.. ప్రజలు ఎలా నమ్ముతారో చెప్పండని ప్రశ్నించారు. వృద్ధులకు రూ.4 వేలు పింఛన్, నిరుద్యోగ భృతి నెలకు రూ.3 వేలు, పెళ్లి చేసుకున్న ప్రతీ మహిళకు నెలకు రూ.1500 వంటి పలు పథకాలు పెట్టారని అన్నారు. ఇవేమీ ప్రజలు విశ్వసించడం లేదన్నారు. మేనిఫెస్టోలోని హామీలు అమలు సాధ్యం కావని కూటమిలోని బీజేపీ నేతలే అంటున్నారని చెప్పారు. మరోసారి ప్రజలు చంద్రబాబును నమ్మి మోసపోవడానికి సిద్ధంగా లేరన్నారు. రాష్ట్ర ప్రజలకు జగనంటే ఓ నమ్మకం.. ఓ ధైర్యం.. ఓ భరోసా.. అని అన్నారు. వచ్చేది జగనన్న ప్రభుత్వమేనని పేర్కొన్నారు.

ఓటరు స్లిప్పులు తీసుకోవాలి



స్లిప్పులు పంపిణీ చేస్తున్న బీఎల్‌ఓలు

పాలకొండ: ఓటరు స్లిప్పుల పంపిణీ బీఎల్‌ఓలకు సమస్యగా మారింది. అధికారులు మరో మూడు రోజుల్లో స్లిప్పులు పంపిణీ పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేయడంతో గత మూడు రోజులుగా బీఎల్‌ఓలు పంపిణీని ముమ్మరం చేశారు. ఓటర్లు అనాసక్తి కారణంగా పంపిణీ మందకొడిగా సాగుతోంది. ఓటరు అడ్రస్‌లు పట్టుకుని పట్టణంలో బీఎల్‌ఓలు తిరుగుతున్నారు. పట్టణంలోని 176 పోలింగ్ కేంద్రం పరిధిలో 1218 మంది ఓటర్లు ఉండగా గత మూడు రోజులుగా 374 స్లిప్పులు మాత్రమే పంపిణీ చేయగలిగారు. దీనిపై తహసీల్దార్ వరహాలు స్పందిస్తూ ఓటర్లు సహకారం అందించాలని కోరారు.

ఎన్నికల నియామవళిపై అవగాహన

వీరఘట్టం: ఎన్నికల నిబంధనల ప్రకారం మే 13న జరగనున్న ఎన్నికల పోలింగ్ రోజున కేంద్రానికి 100 మీటర్ల సమీపంలో ఉన్న ఇళ్లల్లో ఆ ఇంటి కుటుంబ సభ్యులు తప్ప వేరే వాళ్లు ఉండకూడదని ఎస్‌ఐ షేక్ ఫకృద్దీన్ అన్నారు. మండలంలోని కంబర గ్రామంలో ఎన్నికల నిబంధనలపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఎన్నికల నిబంధనలపై అవగాహన కల్పించారు. అనంతరం పోలింగ్ కేంద్రాలకు సమీపంలో ఉన్న వారికి నోటీసులు అందజేశారు.

బాబూ.. నీకిది తగునా...



పాలకొండ: పింఛన్ల పంపిణీ కౌంటర్ వద్ద అవస్థలు పడుతున్న వృద్ధులు

ఐదేళ్లు హాయిగా ఇంటి పట్టానే అందుకున్న వైఎస్సార్ పింఛన్ కానుక చంద్రబాబు చేసిన ఫిర్యాదులతో ఇంటి వద్దకు రాకుండా పోయింది. టీడీపీ అధినేత చంద్రబాబు కుట్రలతో ప్రభుత్వం మే నెల పింఛన్‌ను బ్యాంకు ఖాతాల్లో జమ చేసింది. దివ్యాంగులు, మంచం పట్టిన వారికి మాత్రం ఇంటి వద్దకే వెళ్లి అందజేసే ఏర్పాట్లు చేసింది. అయితే ఇన్నాళ్లు ఇంటి వద్దకే పింఛన్ అందజేసే వలంటీర్లు చంద్రబాబు ఫిర్యాదుతో రాజీనామాలు చేయాల్సి వచ్చింది. పింఛన్ అందజేసే వారు లేకపోవడంతో ప్రభుత్వం పింఛన్‌దారులు ఇబ్బంది పడకూడదని తలచి వారి అకౌంట్లలో నగదు జమ చేసింది. ఆ నగదు డ్రా చేసేందుకు బ్యాంకులకు వేల సంఖ్యలో లబ్ధిదారులు వస్తున్నారు. మండుటెండలో తీవ్ర ఇబ్బందులు పడుతూ డ్రా చేస్తున్నారు. ఈ క్రమంలో ఇదంతా టీడీపీ కుట్రల వల్లే జరిగిందని తెలుసుకున్న పింఛన్ లబ్ధిదారులు చంద్రబాబుపై మండి పడుతున్నారు. బాబు వల్లే ఈ కష్టాలు తమకు దాపురించాయని దుయ్యబడుతున్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో గౌరవంతో తమకు ఇంటికే పింఛన్ పంపించే వారని, బాబు కుట్రలతో తమకీ కష్టాలు వచ్చాయని, మా ఉసురు తగలక మానదని శాపనార్థాలు పెడుతున్నారు. బ్యాంకుల వద్ద మాకీ తిప్పలు చంద్రబాబు వల్లేనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓ వైపు ఎండ తీవ్రత, మరో వైపు క్యూల్లో నిలబడే ఓపిక లేక అవస్థలు పడుతున్న వృద్ధులు చంద్రబాబుకు ఓటుతో బుద్ధి చెబుతామని హెచ్చరిస్తున్నారు.

– సాక్షి నెట్‌వర్క్

ముసిలివాళ్లమని కనికరం లేదా..



మా ఇంటి గడపకు వలంటీర్ పింఛన్ అందించేవాడు. చంద్రబాబు నాటకాలతో వలంటీర్లను తొలగించేలా చేసి మమ్మల్ని తిప్పిస్తున్నాడు. పింఛన్ డబ్బుల కోసం ఆరు కిలో మీటర్లు దాటి మనవడు సాయంతో వచ్చాను. మాకెందుకు ఈ కష్టాలు. చంద్రబాబుకు న్యాయం కాదు. చెప్పల గౌరమ్మ,వృద్ధురాలు, లివిరి, భామిని

మా ఉసురు తగలక మానదు..



ముసిలి వాళ్లమని చూడకుండా వలంటీర్లను రానివ్వకుండా అడ్డుకొన్న చంద్రబాబుకు మా ఉసురు తగులుతుంది. మండుటెండలో కాలినడకన బ్యాంకులు చుట్టూ తిరుగాడుతున్నాం. మా పింఛన్ డబ్బులు కోసం నానా అవస్థలు పడుతున్నాం. మా కష్టాలు ఊరుకే పోవు. మా ముసిలి ప్రాణాల ఉసురు తగులుతుంది.

నాగవంశపు అక్కమ్మ, బురుజోల, భామిని

వలంటీర్ల సేవలే కావాలి..



జగన్ బాబు మా ఇంటి వద్దకే పింఛను పంపించాడు. నెలలో మొదటి రోజునే మా వలంటీరు ఇంటికి వచ్చి ఈ సొమ్ము ఇచ్చేవాడు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. గత నెల అధికారులు వచ్చారు. ఇప్పుడు బ్యాంక్‌కు వెళ్లి పింఛను తెచ్చుకున్నాను. ముసలి తనంలో, మండు వేసవిలో మేము ఎలా అంత కష్టం పడగలం. మా ఉసురు తగులుతుంది. చంద్రబాబు కుట్రతో వలంటీర్లను తొలగించారని మాకు తెలుసు. సరైన సమయంలో బాబు, వారితో కలసి కుట్రలు చేస్తున్న వారికి బుద్ధి చెబుతాం.

ఈశర్ల లక్ష్మం, తంపటాపల్లి, పాలకొండ

వ్యయప్రయాసలు పడుతున్నాం...



ఈ నెల పింఛన్ నగదు బ్యాంకు ఖాతాలో జమ చేయడం వలన ఆ నగదును విత్‌డ్రా చేసుకునేందుకు ఎంతో వ్యయ ప్రయాసలు అనుభవిస్తున్నాం. మా గ్రామం నుంచి గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలోని బ్యాంకుకు రానూ పోనూ ఆటో చార్జీ రూ.160 కాగా, భోజనం, తాగు నీరు కోసం మరో రూ.150లు వెచ్చించాల్సి వచ్చింది. రాజకీయ కక్షలతో మా లాంటి వారి జీవితాలతో ఆడుకోవడం దారుణం.

కుంబురుక సుబ్బారావు, సొబ్బ, గుమ్మలక్ష్మీపురం

నగదు లేక వెళ్లిపోమన్నారు..



మావంటి వృద్ధులకు పింఛను అవసరం ఎంతో ఉంది. రెండు నెలలుగా వలంటీర్లు రావటం లేదు. మేమే ఆ సొమ్ము కోసం ఇబ్బందులు పడుతున్నాం. గత నెల అధికారులు ఇచ్చారు. ఈ నెల బ్యాంక్ వద్దకు వెళ్లాలన్నారు. వెళ్లాం.. నగదు లేదు మళ్లీ రమన్నారు. ఈ వయసులో, ఎండలో ఎలా తిరగలేకపోతున్నాం. వలంటీర్ల ఉన్నప్పుడే బాగుండేది. ఇంటికి తెచ్చి పింఛను అందించారు. వలంటీర్లు ఎవరి కారణంగా ఆగిపోయారో తెలుసుకున్నాం. మళ్లీ జగనే వస్తారు. మా కష్టాలు తీరుతాయి.

వారాడ వరాలు, పాలకొండ



భామిని: బ్యాంకు వద్ద పింఛన్‌దారుల పడిగాపులు



గుమ్మలక్ష్మీపురం: పింఛన్ నగదు కోసం బ్యాంకు వద్ద వేచి చూస్తున్న వృద్ధులైన మహిళలు



సీతంపేట: యూనియన్ బ్యాంకు వద్ద పింఛన్‌దారుల అవస్థలు



కురుపాం: పింఛన్ కోసం కురుపాం స్టేట్ బ్యాంకుకు వచ్చిన గిరిజన వృద్ధులు, వితంతువులు

మాట తప్పని నేత జగనన్న



కీసరి గ్రామంలో ఫ్యాన్ గుర్తును చూపుతూ ఓటు అడుగుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి పాముల పుష్పశ్రీవాణి

- మోసగాడు చంద్రబాబు
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి

గుమ్మలక్ష్మీపురం: మేనిఫెస్టోలో ప్రకటించిన ప్రతీ ఒక్క హామీని అమలు చేసే నైజం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదని ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి అన్నారు. మండలంలోని వంగర పంచాయతీలోని డోలుకోన, వంగర గ్రామాల్లో, కేదారిపురం పంచాయతీలోని కేదారిపురం, కేడీకాలనీ, సీమలగూడ, చింతమానుగూడ, సోంద్రుకోన పంచాయతీలోని నాంద్రుకోన, కీసరిగూడ, కీసరి, రెల్ల పంచాయతీ గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామస్తులంతా సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐదేళ్లలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం గిరిజనులు అడుగకుండనే అటవీ భూములకు శాశ్వతమైన హక్కులు కల్పిస్తూ పట్టాలను మంజూరు చేసిందన్నారు. ఆ భూముల్లో పంటలు సాగు చేసుకునేందుకు వీలుగా రైతు భరోసా పథకం ద్వారా పెట్టుబడి సాయాన్ని కూడా అందించామన్నారు. మండల స్థాయికే పరిమితమైన ప్రభుత్వ సేవలను గ్రామ సచివాలయం వ్యవస్థ ద్వారా గ్రామస్థాయికి తీసుకొచ్చి, అర్హులకు ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలన్నీ వలంటీర్ల ద్వారా ఇంటి ముందుకే తీసుకొచ్చి అందజేయడం జరిగిందన్నారు. ఎన్నికలప్పుడే ప్రజల ముందుకు వచ్చే చంద్రబాబు జనసేన, బీజేపీని వెంటబెట్టుకొని సూపర్ 6 పేరుతో అమలు సాధ్యం కాని హామీలిచ్చి ప్రజల ముందుకు వస్తున్నారని, వారి మాయమాటలు నమ్మి మోసపోవద్దని హితవు పలికారు. 2019 ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీని అమలుపర్చి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేసిన జగనన్నకు మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు త్వరలో జరిగే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా జి.తనూజ రాణిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఆమె వెంట ఎంపీపీ కుంబురుక దీనమయ్య, జెడ్పీటీసీ మండంగి రాధిక, వైస్ ఎంపీపీలు నిమ్మక శేఖర్, లక్ష్మణరావు, రజక కార్పొరేషన్ డైరెక్టర్ గోరిశెట్టి గిరిబాబు, పార్టీ నాయకులు నిమ్మక కృష్ణ, పత్తిక తిరుపతిరావు, అభిమన్యు, తోయక గోపాల్, బి.నాగు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు బి.గౌరీశంకరరావు, నాంద్రుకోన సర్పంచ్ పత్తిక ముసురు, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకూ 'నవరత్నాలు'

- మేనిఫెస్టోలో ప్రకటించిన సీఎం జగన్
- చిరుద్యోగులు హర్షాతిరేకాలు

గుమ్మలక్ష్మీపురం: ప్రభుత్వ కార్యాలయాల్లో చాలీచాలని జీతాలతో పని చేస్తున్న చిరుద్యోగులకు(అవుట్ సోర్సింగ్) వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం బాసటగా నిలవనుంది. ఇప్పటి వరకు ఏ ప్రభుత్వమూ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పట్టించుకోలేదు. వారికి ఆదాయం బాగానే వస్తుందన్న రీతిలో ప్రభుత్వం నుంచి అందే ఏ ఒక్క ప్రయోజనం చేకూర్చలేదు. దీనికి భిన్నంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వారికి కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు చర్యలు తీసుకోనుంది. ప్రజలందికీ లబ్ధి చేకూర్చే పథకాలను ప్రభుత్వం నుంచి జీతం అందుకునే చిరుద్యోగులైన అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు సైతం అందే విధంగా చర్యలు తీసుకోబోతోంది. వైఎస్సార్‌సీపీ 2024 ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించింది. నవరత్నాల పథకాలైన విద్య, వైద్యం, వ్యవసాయం, ఉన్నత విద్య, పేదలందరికీ ఇళ్లు, మహిళా సాధికారత, సామాజిక భద్రత, అభివృద్ధి, నాడు నేడు ఇలా నవరత్నాలను వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వ అమలు చేస్తోంది. వీటిలో అర్హత కలిగి, లబ్ధి చేకూరే అన్ని పథకాలను ఆప్కాస్ ద్వారా జీతాలు పొందే అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు కూడా అందించాలని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో రేషన్ కార్డుకు, సొంత ఇంటి కల సాకారానికి, ఆరోగ్య శ్రీ వంటి వైద్య సేవలకు, పిల్లల ఉన్నత చదువులకు ఇలా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు రానున్న రోజుల్లో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సైతం అందనున్నాయి. జీతాలు తక్కువే తీసుకుంటున్నప్పటికీ ప్రభుత్వ ఉద్యోగులుగా ముద్ర పడటంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలేవీ తమ దరి చేరేవి కావని, ఇకపై నవరత్నాల పథకాలను అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు కూడా వర్తింపజేసేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి తన మేనిఫెస్టోలో పొందుపర్చడం పట్ల అవుట్ సోర్సింగ్ ఉద్యోగులంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ కుటుంబాలకు సైతం లబ్ధి చేకూరుతుందని సంబరపడుతున్నారు.

జగనన్న మాట ఇచ్చాడంటే నిలబెట్టుకుంటాడని త్వరలో తమకు కూడా మరింత భరోసా లభించనుందని అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

బాధిత కుటుంబానికి సాయం

భామిని: మండలంలోని బాలేరుకు చెందిన కుప్పిలి వరలక్ష్మి(56) అనారోగ్యంత ఇటీవల మృతి చెందింది.

విషయం తెలుసుకున్న విశాఖకు చెందిన భోగి వెంకటరత్నం కుమారులు మృతురాలి కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించారు. ఆమె భర్త కుప్పిలి పెంటయ్యకు మూడు ప్యాకెట్ల బియ్యం అందజేశారు.

జగనన్నతోనే గడప గడపకు పాలన



ప్రచారంలో విశ్వాసరాయి కళావతి

- ప్రచారంలో ఎమ్మెల్యే కళావతి

పాలకొండ రూరల్: జగనన్నతోనే రాష్ట్రంలో గడప గడపకు ప్రభుత్వ పాలన అందిందని, మరోమారు అందాలంటే మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి, ఎమ్మెల్సీ కుంబా రవిబాబు అన్నారు. మండలంలోని తంపటాపల్లి, తుమరాడ, వీపీ.రాజుపేట, అర్థలి గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడప వద్దకు వచ్చిన తమ అభిమాన నాయకురాలు కళావతికి ఎదురువచ్చి ప్రజలు విజయ తిలకాలు దిద్దారు. పూల వర్షం కురిపిస్తూ, మంగళ హారతులు పడుతూ అక్కున చేర్చుకున్నారు. తంపటాపల్లిలో ఊరు... వాడ ఏకమై ఘన స్వాగతం పలికారు. జై జగన్ నినాదాలు చేస్తూ కళావతి వెంట అడుగులు వేసింది. ఎండ మండుతున్నా, చెమటలు పడుతున్నా వెనుకడుగు వేయకుండా అక్కడి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. యువత, మహిళలు జగన్ పాటలకు నృత్యాలు చేస్తూ సందడి చేశారు. ముఖ్యంగా పింఛను కోసం ఇళ్ల నుంచి బయటకు వెళ్తున్న వృద్ధులు తమ గోడు కళావతికి వినిపించారు. ఈ పరిస్థితికి కారణమైన వారికి తమ ఉసురు తగులుతుందని, సరైన సమయంలో ఓటుతో బుద్ధి చెబుతామన్నారు. సంక్షేమాన్ని తమ గడప వద్దకు తీసుకువస్తున్న జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుంటామని చేతిలో చెయ్యి వేస్తూ అక్కచెల్లెమ్మలు, అవ్వాతాతలు హామీ ఇచ్చారు. ప్రచారంలో ఎంపీపీ బొమ్మాళి సుధా భాను, వైస్ ఎంపీపీ కనపాక సూర్యప్రకాష్, వాకముడి అనీల్‌కుమార్‌తో పాటు పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, పీఏసీఎస్ అధ్యక్షులు నల్లి శివప్రసాద్, లోలుగు విశ్వేశ్వరావు, టి.ఉపేంద్ర, గుణుపూరు శివ, బూరాడ తేజేశ్వరరావు, లోలుగు నారాయణరావు, కోట అజేయ్‌కుమర్, రణస్థలం రాంబాబు, గోగుల కళ్యాణి, అల్లు సురేష్ కుమార్, సాయి కుమార్, శ్రీనివాసరావు, వారాడ నాగేంద్ర, బొచ్చ రమణ, వారాడ బాబు, బి.వెంకటరమణ, ఆర్.సోమినాయుడు, బి.అప్పారావు, టి.చిన్నారావు, వి.జనార్దనరావు, లేవేటి శ్యామ్ బాబు, మొయ్యి ఈశ్వరారవు, కె.సూర్యనారాయణ, మజ్జి నవీన్‌కుమార్, గొర్ల రవి, చంద్రమౌళి, గవర ప్రవీణ్‌కుమార్, నగర పంచాయతీ పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.

వారికి విలువలు.. విశ్వసనీయత లేదు..

పాలకొండ రూరల్: కేవలం అధికార కాంక్షతో జత కట్టిన పార్టీలకు రాజకీయంగా విలువలు... విశ్వసనీయత లేదని, ప్రజలను మోసం చేసి ఓట్లు దండుకునేందుకు అమలు చేయలేని మేనిఫెస్టోతో గారడీ చేస్తున్నారని ఎమ్మెల్సీ కుంబా రవిబాబు ధ్వజమెత్తారు. శుక్రవారం పాలకొండ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన ఎమ్మెల్యే కళావతితో కలిసి విలేకరులతో మాట్లాడారు.

జయకృష్ణకు ఓటు అడిగే హక్కు లేదు...

- వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి ప్రేమభూషణరావు



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి

వీరఘట్టం: కనీస నైతిక విలువల్లేని జనసేన పార్టీ అభ్యర్థి జయకృష్ణకు ప్రజలను ఓటు అడిగే హక్కు లేదని వైస్సార్‌సీపీ పార్వతీపురం మన్యం జిల్లా కార్యదర్శి కళింగ ప్రేమభూషణరావు అన్నారు. స్థానిక విలేకరులతో ఆయన శుక్రవారం మాట్లాడారు. 2014లో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు పాలకొండ నియోజకవర్గంలో జయకృష్ణ చేసిన అరాచకాలు అందరికీ తెలుసునన్నారు. అంగన్‌వాడీ పోస్టుల నియామకాల్లో ఆయన చేసిన పైరవీలు ఈ ప్రాంత ప్రజలు మరచిపోలేదన్నారు. అందుకే 2018లో ఓటర్లు బుద్ధి చెప్పారన్నారు. వైఎస్సార్‌సీపీ పాలన రాష్ట్రంలో ఒక స్వర్ణయుగమన్నారు. జగనన్న పాలనలో అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందాయన్నారు. ప్రజలంతా జగన్‌మోహన్‌రెడ్డి పాలనను మళ్లీ కోరుకుంటున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ఘోర పరాజయం తప్పదని అన్నారు. ఆయన వెంట పార్వతీపురం మన్యం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు బూరాడ లక్ష్మీనారాయణ, భోగి మదన్, నులకజోడు ప్రేమ్‌చంద్, లెంక నాగేశ్వరరావు ఉన్నారు.

పోలింగ్ సిబ్బందికి శిక్షణ

సీతంపేట: స్థానిక ఐటీడీఏ, ఏపీటీడబ్ల్యూజీఆర్ పాఠశాలలో పోలింగ్ సిబ్బందికి శుక్రవారం శిక్షణ ఇచ్చారు. ఇతర మండలాలకు చెందిన ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈవీఎం యంత్రాల పనితీరు, మాక్ పోలింగ్ చేసే విధానం తదితర అంశాలపై మాస్టర్ ట్రైనీలు వివరించారు. సందేహాలను నివృత్తి చేశారు.